కెమెరా కట్ చేసి.. కిటికీ గ్లాస్ తీసేసి

- ఎంపీ డీకే అరుణ ఇంట్లోకి దుండగుడి చొరబాటు..
- రెండు గంటల పాటు ఇంట్లోనే..
- హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆగంతకుడు చొరబడిన ఘటనపై మహబూబ్‌నగర్‌లో ఎంపీ డీకే అరుణ అనుమానాలు

మీడియాతో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 16 ప్రభాత వార్త: గత రాత్రి హైదరాబాద్‌లోని తన ఇంట్లో జరిగిన ఆగంతకుడి చొరబాటు ఘటనపై ఎంపీ డికె అరుణ భయాందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంపీ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. తన భద్రతపై అనుమానాలు కలుగుతున్నాయని తాను సీఎం ఉండే ఏరియాలోనే ఉంటానని, అయినా దుండగులు చొరబడడం తనకు మరింత ఆందోళన కలిగిస్తుంది అన్నారు. గతరాత్రి ఓ దుండగుడు ఇంట్లోకి వెనక కిచెన్ లోకి ప్రవేశించి గంటన్నర పాటు కలియదిరిగి వెళ్లిపోయాడని, ఇది ముమ్మాటికీ అనుమానాలకు తావిస్తోందన్నారు.

అసలేం జరిగిందంటే...? గత 2 రోజులుగా నేను మహబూబ్‌నగర్‌లోనే ఉన్నానని, గత అర్ధ రాత్రి 3 గం.లకు కిచెన్ కిటికీ తీసి ఇంట్లోకి వచ్చారని, ఇల్లంతా ఒక గంటన్నర పాటు ఇంట్లో కలియ తిరిగారని చెప్పారు. ఈ విషయం ఇవాళ మార్నింగ్ 6 గం.లకు తెలిసిందన్నారు. కిచెన్‌లో కెమెరా కట్ చేసి, కింద గ్లాస్ తీసేసి ఇంట్లోకి వచ్చాడని, ముఖానికి మాస్క్, గ్లౌస్, బ్యాగ్, షూ ధరించాడన్నారు. డైనింగ్ హాల్‌లో కెమెరా తిప్పేసి డ్రాలు తెరిసి, అన్ని చిందర వందర పడేశాడని, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోని అన్నిరూములు తిరిగినట్లు రికార్డ్ అయిందన్నారు. తెల్లవారుజామున 4:30 నిమిషాలకు ఇంట్లోంచి వెళ్లిపోయాడని, గంటన్నర పాటు ఇంట్లో ఏం రెక్కీ చేశాడో అర్థం కావడం లేదని తెలిపారు. వాడు వచ్చి నప్పుడు ఇంట్లోవాళ్లు ఎవరైనా చూసి ఉంటే చంపేసేవాడేమో.. ఏం జరిగేదో ఊహించుకుంటేనే భయం వేస్తోందన్నారు. దొంగతనానికే వచ్చి ఉంటే ఏదోటి తీసుకెళ్లాలి కదా కానీ, ఇంట్లో నుంచి ఎలాంటి వస్తువులు పోలేదని పేర్కొన్నారు. తన మనమరాలి రూమ్‌లోకి వెళ్ళాడని, ఆ సమయంలో ఆమెకు మెలకువ వచ్చి ఉంటే ఏం చేసేవాడో అని భయాందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఉండే లేన్‌లోనే తాను ఉంటానని, అయినా ఇలా దుండగులు చొరబడటం భయాందోళనకు గురి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్‌గా దృష్టి సారించాలని భద్రత పెంచాలని కోరారు. జాతీయ రాజకీయాల్లోనూ కీలక నేతగా ఉన్న నా ఇంట్లోనే ఈ పరిస్థితి ఉంటే భద్రత ఎక్కడుందంటూ ప్రశ్నించారు. ఇంట్లోకి దుండగుడు చొరబడిన విషయమై ఇప్పటికే పోలీసులకు కంప్లైంట్ ఫైల్ చేసినట్లు వెల్లడించారు. తన సెక్యూరిటీపై సీఎం స్పందించాలని, ఇంటెలిజెన్స్‌తో ఈ విషయంపై మాట్లాడినట్లు తెలిపారు. అసలు నా ఇంట్లోకి చొరవబడింది ఎవరు..?

ఎందుకొచ్చారన్న విషయంపై చాలా అనుమానాలు కలుగుతున్నాయని, తనకు ఏదైనా ప్రాణహాని తలపెట్టే చర్యలకు పూనుకున్నారా అని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.

బెట్టింగ్ భూతం..

- గేమింగ్ యాప్స్‌పై నిఘా
- ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్న యువత
- పెరుగుతున్న ఆన్లైన్ బెట్టింగ్ సంస్కృతి
- యాప్స్‌ను తొలగించాలని పోలీస్ శాఖ సూచన
- కఠిన చర్యలు తీసుకుంటాం : మహబూబ్‌నగర్ ఎస్‌పి డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 16 ప్రభాతవార్త: ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ పై నిర్వాహకులపై ఇకమీదట సర్కారు మరింత కఠినంగా వ్యవహరించనుంది. ఆన్లైన్‌బెట్టింగ్ యాప్స్ పై, నిర్వాహకులపై పోలీస్‌శాఖ ఉక్కుపాదం మోపనున్నది. ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్‌ను అక్రమంగా సంపాదించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. లాభార్జనే ధ్యేయంగా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో బెట్టింగ్ యాప్స్‌ను డౌన్లోడ్ చేసుకొని అప్పుల పాలై ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు మరిన్ని పునరావృతం కాకుండా పోలీస్ శాఖ ముందుచూపుతో అవగాహన కల్పించేందుకు సిద్ధమైంది. బెట్టింగ్ యాప్స్‌పై నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధమైంది.

గెలుపుతో ప్రారంభమై ప్రాణాలు పోయే దాకా..

మొదట్లో ఏ బెట్టింగ్ యాప్ అయినా కొంత డబ్బు ఇన్వెస్ట్ చేస్తే గేమ్‌లో గెలిచేలా చేస్తారు. అలా గెలిచిన మొత్తం మరికొంత ఇన్వెస్ట్‌మెంట్ పెడతారు. మళ్లీ గెలుస్తారు.. మరింత ఎక్కువ సంపాదించాలనే ఆశతో సహజంగానే మళ్లీ బెట్టింగ్ పెట్టేందుకు ఆసక్తిగా ఉంటారు. ఇక్కడి నుంచి అసలు సమస్య ప్రారంభమవుతుంది. ఎప్పుడైనా ఓడిపోతే ఓడిపోయిన సొమ్మును తిరిగి పొందాలని మళ్ళీ బెట్టింగ్ పెడతారు. ఇలా నిరంతరంగా కొనసాగుతూనే ఉంటుంది. ఇది ఒక విష వలయంలా యువతను తప్పుదోవ పట్టిస్తూ ప్రాణాల మీదకు తెస్తుంది. మానసికంగా బలహీనంగా చేస్తుంది ఆర్థికంగా బలహీనమైపోతారు. దిక్కుతోచని అయోమయ స్థితిలోకి వెళ్లి ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్నారు.

మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్స్‌ను ప్రోత్సహిస్తున్న వారిపై కఠినచర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డి.జానకి హెచ్చరించారు. "అక్రమ బెట్టింగ్, గేమింగ్ యాప్స్‌కు స్వస్తి చెప్పండి - మీ భవిష్యత్తును సురక్షితంగా కాపాడుకోండి!" అనే నినాదంతో ముందుకెళ్తున్నట్లు ఎస్పీ వివరించారు. ఇటీవల యువత, విద్యార్థులు తక్కువసమయంలో అధిక డబ్బులు సంపాదించాలనే ఆకాంక్షతో ఈ బెట్టింగ్ యాప్స్‌లో పాల్గొనడం, అప్పులపాలై తీవ్ర ఒత్తిడికి గురవడం, చివరికి ప్రాణాలను కోల్పోతున్న ఘటనలు పెరుగుతున్నాయి. పోలీస్ శాఖ ఆధునిక సాంకేతికతను వినియోగించి, అక్రమ బెట్టింగ్ యాప్స్‌పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అక్రమ బెట్టింగ్ యాప్స్‌లో పాల్గొన్నా, గేమింగ్ యాప్స్‌ను ప్రోత్సహించినా చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. సోషల్ మీడియా వేదికగా వీటిని ప్రచారం చేసే ఇన్ఫ్లుఎన్సర్లపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అక్రమంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ నిర్వహించే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, అక్రమ యాప్స్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని సైబర్ మోసగాళ్లు దొంగిలించే ప్రమాదం ఉందని పోలీ సులు హెచ్చరించారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు ఈ బెట్టింగ్ యాప్స్ బారిన పడుతున్నారు. ఇది వారి జీవితాలను నాశనం చేసే ప్రమాదం ఉంది" అని తెలిపారు.

వ్యసనంగా ఆన్లైన్ గేమింగ్..

పిల్లల్లో వ్యసనంగా మారుతున్న ఆన్లైన్ గేమింగ్ భారత్‌లో అలాంటి వారు 19.9 శాతం మంది గేమింగ్ కన్సోల్స్‌లో పేరెంటల్ కంట్రోల్ వినియోగించాలంటున్నారు. ప్రస్తుత రోజుల్లో స్కూల్, కాలేజీ నుంచి రావడం ఆలస్యం పిల్లలు చేసే మొదటి పని ఫోన్ చేతిలోకి తీసుకోవడం. ఫేస్ బుక్, ఇన్‌స్టా అంటూ గంటల తరబడి ఫోన్ చూసుకుంటూ ఉండిపోతున్నారు. వీటితో పాటు పర్సనల్ కంప్యూటర్లు, గేమింగ్ కన్సోల్స్ ప్లాట్ ఫామ్‌లలోని ఆన్‌లైన్ గేమ్స్‌కి అడిక్ట్ అయిపోతున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న గేమింగ్ కంపెనీలు పిల్లలపై ఒత్తిడి పెంచుతున్నాయి. ఇది వారిలో మానసిక సమస్యలకు, తల్లిదండ్రుల సొమ్మును దొంగచాటుగా ఆన్‌లైన్ ఆటలకు ఊడ్చేసే పరిస్థితికి దారితీస్తోందని నిపుణులు అంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా 10నుండి 19ఏళ్ల వయసు పిల్లల్లో 1.3మంది ఆన్‌లైన్ ఆటలకు బానిసలుగా మారగా, భారత్‌లో అలాంటి వారు 19.9శాతం మంది ఉన్నట్లు ఇటీవల ఓ పరిశోధనలో వెల్లడైంది. ఈ క్రమంలోనే పిల్లలు ఆడుతున్న గేమ్స్ పై తల్లిదండ్రులు ఓ కన్ను వేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

అకౌంటు వివరాలు హ్యాక్..

అక్రమ యాప్స్‌లో డబ్బులు పెట్టి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలి. గేమింగ్ యాప్స్ ద్వారా ప్రమాదకర మాల్‌వేర్, ఫేక్ లింక్స్ ద్వారా వ్యక్తిగత అకౌంట్ వివరాలు లీక్ అయ్యే ప్రమాదం ఉంది. ఈ బెట్టింగ్ యాప్స్ వాడకాన్ని పూర్తిగా మానుకోవాలి. జిల్లా ప్రజలకు, యువతకు ఒక విజ్ఞప్తి. మీ చుట్టూ ఇటువంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయండి. 100 డయల్ చేయండి లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వండి. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. జిల్లా ప్రజల సహకారంతో, యువత ఆత్మహత్యల వంటి దురదృష్టకర సంఘటనలు జరుగకుండా కాపాడడమే మా లక్ష్యమని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ ధరావత్ జానకి తెలియజేశారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



పర్యటక కేంద్రంగా చంద్రఘడ్ కోట

అమరచింత, మార్చి 16 ప్రభాతవార్త : ఉమ్మడి పాలమూరు జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చంద్రఘడ్ కోటను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పర్యటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం అమరచింత మండలంలోని చంద్రగట్టు గ్రామంలోని చంద్రఘడ్ కోటను మక్తల్ ఎమ్మెల్యే, డా. వాకిటి శ్రీహరి, పీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కేశం నాగరాజుగౌడ్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ రెడ్డితో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రగడ కోటను కలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎన్నికలలో చంద్రఘడ్ కోటను అభివృద్ధి చేస్తానని ఇచ్చిన హామీ మేరకు చంద్రఘడ్ కోటను పరిశీలించానని అన్నారు. ఎంతో ప్రాచుర్యం పొందిన చంద్రఘడ్ కోటను పురావస్తు శాఖకు సంబంధించిన అధికారులతో మాట్లాడి చంద్రఘడ్ కోటను అధికారులు సందర్శిస్తారని అలాగే చంద్ర గట్టు అభివృద్ధికి మొదటి విడతగా రూ.25 లక్షల నిధులను మంజూరు చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

నిరంతర వెలుగులు అందిస్తాం: ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

ప్రత్యేక ఫీడర్ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

బాలానగర్, మార్చి 16 ప్రభాతవార్త: 24 గంటల కరెంటు అందించడమే తమ ప్రభుత్వ సంకల్పమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. బాలానగర్ మండలంలోని పెద్దరేవల్లి గ్రామంలోని ..33/11రీజు సబ్ స్టేషన్‌లో పెద్దరెవల్లి గ్రామానికి 24 గంటల ప్రత్యేక ఫీడర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 6 గ్యారంటీ పథకాల అమలుపై సర్కారు దృష్టి కేంద్రీకరించిందని పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇల్లులేని పేదలకు గూడు కల్పించే దిశగా రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు ప్రకటించారు.

ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు

దక్కడం తెలంగాణకు గర్వకారణం

- నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల్ నిలువురాళ్ళను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు:
- నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటాం
- పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతాం

నిలువురాళ్లను సందర్శిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కృష్ణ, మార్చి16 ప్రభాతవార్త : ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కృష్ణా మండలం ముడుమల్ నిలువు రాళ్ల (మెన్హిర్స్)ను మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. నిలువు రాళ్లు, సప్తర్షి మండలంతో ఖగోళ పరిజ్ఞానాన్ని, కాలాలను, వాతావరణ మార్పులను ఆనాడే తెలుసుకునేవారని, కాలాలను గుర్తించడానికి ఆది మానవులు నిలువురాళ్లను ఓ క్రమంలో ఏర్పాటు చేసినట్లు చారిత్రక పరిశోధకులు, ఖగోళ శాస్త్రవేత్తలు మంత్రికి వివరించారు. ఎలాంటి సాంకేతికత లేని 4 వేల సంవత్సరాల క్రితమే రాళ్ల ద్వారా తెలుసుకోవడం అనేది ఆబ్బురపరిచేలా, అద్భుతంగా ఉందని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ నిలువు రాళ్లకు యునెస్కో శాశ్వత గుర్తింపు - మిగతా3లో..

38 కోట్లతో అలంపూర్‌లో

అభివృద్ధి పనులు

- ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో అల్లంపూర్ అభివృద్ధికి ప్రాధాన్యత
- ఓడిన, గెలిచిన అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా
- సిసి రోడ్ల నిర్మాణాలను ప్రారంభించిన ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

ఇటిక్యాల, మార్చి 16 ప్రభాతవార్త: గత 14 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి సొంత జిల్లా కావడంతో అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం వివిధ పనులకు రూ.38 కోట్ల నిధులు మంజూరు అయినట్లు వాటితో నియోజకవర్గంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అల్లంపూర్ నియోజకవర్గంలో తాను ఓడిన గెలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ వివరించారు. ఆదివారం మండల పరిధిలోని మునగాల గ్రామ సమీపంలో ఆర్‌అండ్ బి రోడ్డు నుండి దర్గా వరకు రూ. 30 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను ఆయన ప్రారంభించారు. అలాగే ధర్మవరంలో రూ.10 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణాలను మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మునగాల శివారులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాలలో సిసి రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు, అంగన్వాడి భవనాల నిర్మాణాలు, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలు, ఎస్సీ సబ్‌ప్లాన్, ఎస్‌జిఎఫ్, ఈజీఎస్ కింద అలంపూర్ నియోజకవర్గంలో 38కోట్లతో మౌలిక వసతులను కల్పించేందుకు అలాగే 72 ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. మండలంలో అభివృద్ధి కార్యక్రమాల కోసం ఒకచోట శంకుస్థాపన చేయడం జరిగిందని గ్రామాలలో నాయకులు పనులను ప్రారంభిస్తారని - మిగతా3లో..

క్రీడా హబ్‌గా వనపర్తి జిల్లా కేంద్రం

- రూ.7.50 కోట్లతో త్వరలోనే టర్ఫ్ మైదానం ఏర్పాటు
- క్రీడాభివృద్ధిలో వనపర్తికి జాతీయ గుర్తింపు

పాఠశాలను పాఠశాల కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, మార్చి16 ప్రభాతవార్త : త్వరలోనే వనపర్తి జిల్లా కేంద్రాన్ని క్రీడా హబ్బుగా ఏర్పాటు చేయనున్నట్లు, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రం డా.బాలకిష్టయ్య క్రీడాప్రాంగణంలో నిర్వహించిన 68వ ఎస్‌జిఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) రాష్ట్రస్థాయి అండర్ 14 ఫుట్బాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత చదువు తోపాటు క్రీడలపై దృష్టి సారిస్తే అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందవచ్చునని, క్రీడాకారులందరూ గెలుపు ఓటములను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకెళ్లాలని వారు సూచించారు. వనపర్తిలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ ఏర్పాటు చేయనున్నామని, దీంతో విద్యార్థులకు మూడవ తరగతి నుంచి పీజీ వరకు ఉన్నత విద్య అందించవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35 అడ్వాన్స్డ్ ఐటిఐ ఇనిస్టిట్యూట్లను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని క్రీడల్లో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందేలా క్రీడాకారులకు తగు శిక్షణ ఇచ్చి తయారు చేయనున్నట్లు వారు వివరించారు. త్వరలోనే వనపర్తిలో ఫుట్‌బాల్ అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వనపర్తికి రాష్ట్రస్థాయిలోనే క్రీడాపర్తిగా గుర్తింపు వచ్చే విధంగా ఇక్కడ 50 గదులతో వసతి గృహాన్ని సైతం నిర్మిస్తామని అన్నారు. అండర్ 14 బాల, బాలికలకు నిర్వహించిన ఈ క్రీడల్లో 20 బాలికల జట్లు, 20 బాలురజట్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఇందులో బాలికల్లో నిజామాబాద్ జిల్లాకు మొదటిస్థానం ,ఆదిలాబాద్ జిల్లాకు రెండవ స్థానం, రంగారెడ్డి జిల్లాకు మూడో స్థానం లభించింది. బాలుర జట్లలో మొదటి స్థానంలో హైదరాబాద్, రెండవ స్థానంలో మహబూబ్నగర్, మూడవ స్థానంలో రంగారెడ్డి జట్లు ప్రతిభ కనబరిచాయి. వారికి ఎమ్మెల్యే మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డిలు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా క్రీడా శాఖ అధికారులు సుధీర్ కుమార్ రెడ్డి, సురేందర్ రెడ్డి, క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల కార్యాలయాన్ని ప్రారంభం

వనపర్తి పట్టణం మర్రికుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ రితంబర పాఠశాల కార్యాలయాన్ని ఆదివారం వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడిమేగా రెడ్డి గారు ప్రారంభించారూ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఉన్నత చదువుతోపాటు మానవత విలువలను నేర్పించాలని నిరుపేదలకు అందించే విద్యను వ్యాపార దృష్టితో చూడకూడదని ఆయన సూచించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డి1, డి2 ప్రదేశాల్లో రెస్క్యూ రెట్టింపు

- సహాయక బృందాలతో పనులు మరింత వేగవంతం
- ఎస్ఎల్‌బిసి టన్నెల్ సహాయక చర్యలపై నాగర్ కర్నూల్ కలెక్టర్ సమీక్ష

సహాయక చర్యల్లో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త : నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని దోమల పెంటలోగల ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ లోపల సహాయక చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి. డి1, డి2 ప్రదేశాల్లో రెట్టింపు సహాయక బృందాలతో పనులు మరింత వేగవంతం చేసినట్లు నాగర్ కర్నూల్ కలెక్టర్ సంతోష్ తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే బృందం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ బృందం, హైడ్రా, ర్యాట్ మైనర్స్ బృంద సభ్యులతో భారీ స్థాయిలో సహాయక చర్యలు కొనసాగిస్తూ, సహాయక బృందాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను, పనికి కావలసిన సామాగ్రిని, నిరంతరం అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగే విధంగా సహాయక బృందాలకు పౌష్టికాహారం, తాగునీరు, మెడికల్ సపోర్ట్, సమయానికి అందేలా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని గుర్తించడానికి జరుగుతున్న సహాయక చర్యలలో దేశంలో గల అన్ని సహాయక బృందాలను సహాయక చర్యల్లో వినియోగిస్తున్నట్లు, అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు, టన్నెల్ ప్రమాదంలో రెస్క్యూ నిర్వహించే నిపుణుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తూ, సహాయక చర్యలు జరుగుతున్న విధానాన్ని రోజు సమీక్షించుకుంటూ సహాయక బృందాల మధ్య సమన్వయంతో పనిచేసే విధంగా అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీమ్, ఎన్‌డిఆర్ఎఫ్ (నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్), ఎస్‌డిఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్), ర్యాట్ మైనర్స్, కడావర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, దక్షిణ మధ్య రైల్వే, బృందాల అధికారులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమం ప్రారంభించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అనాధాశ్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

వేదికపై మంత్రి, ఎమ్మెల్యే పీఠాధిపతులు

మాగనూరు, మార్చి 16 ప్రభాతవార్త : భారతదేశంలో రోజురోజుకు కనుమరుగవుతున్న ఆధ్యాత్మిక సాంస్కృతిక సాంప్రదాయాలను కాపాడుటలో ముందుంటున్న వారు పీఠాధిపతులు అని తెలంగాణ రాష్ట్ర ప్రొఫెషన్‌అండ్ ఎక్సైజ్‌పర్యావరణ, సాంస్కృతిక మరియు పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం మాగనూరు మండలంలోని నేరడగం గ్రామంలోని శ్రీ పశ్చిమాద్రి సంస్థాన విరక్త మఠంలో శ్రీ మూడవ పంచమసిద్ధి లింగ మహాస్వామి 60వ పుణ్యపితి ,జాతర మహోత్సవాల సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా పాల్గొని మఠంలోని గోశాలను, అనాధ ఆశ్రమాన్ని పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తపో భూమి ,పుణ్యభూమి అయినటువంటి శ్రీ మఠం ఆధ్యాత్మిక భావాలతో, చింతనలతో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలు ఎంతో సంతోషం ఇస్తున్నాయన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుండి ఆధ్యాత్మిక, సంస్కృతిక భావనలు అలవర్చుకోవడం కోసం పాఠశాల, అనాధ ఆశ్రమం, గోశాల వంటి కార్యక్రమాలు చేపట్టడం ఈ ప్రాంత ప్రజలను ఆధ్యాత్మిక హిందూ భావజాలన ఏర్పాటు అవుతుందన్నారు. మఠంలో ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వల్ల భక్తులకు ఇబ్బంది కలగకుండా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అన్నదాన సత్రం నిర్మా

నామకరణ మహోత్సవం వేడుకకు హాజరైన ఎమ్మెల్యే

నామకరణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే, మాజీ చైర్మన్‌లు

గద్వాల, మార్చి 16 ప్రభాతవార్త : కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లాలోని మాన్వి లో వాసవి కళ్యాణ మండపం నందు గద్వాల వ్యాపారవేత్త గట్టు ఈశ్వరయ్య మనవరాలు నామకరణ మహోత్సవం వేడుకలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాన్వి మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్ప నాయక్, పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం ఛైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆంజనేయులు, నాయకులు రామకృష్ణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, షాషా, నవీన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి మేఘన్న ఆర్థిక సహాయం

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

శ్రీరంగాపూర్,మార్చి 16 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన బోరెల్లి రంగస్వామి అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, సయ్యద్ వాయిద్దీన్ ఎమ్మెల్యే మెగారెడ్డి దృష్టికి తీసుకుపోగా తక్షణమే స్పందించి రూ.5 వవేల ఆర్థిక సహాయం మృతుడి కుటుంబానికి అందించవలసిందిగా ఆదేశించడం జరిగింది. ఈ మేరకు శ్రీరంగాపూర్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న చేతుల మీదుగా రూ.5వేల ఆర్థికసహాయం ఇవ్వడం జరిగింది. చనిపోయిన వారి కుటుంబాలకు ఈ విధంగా ఆర్థిక సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, మృతి చెందిన కుటుంబం వారు ఎంతో దుఃఖంలో ఉండగా వారి అవసరాల నిమిత్తం సహాయం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జే.ఆశన్న, సయ్యద్ వాయిద్దిన్, కాంగ్రెస్ నాయకులు బి. రమేష్, బి శ్రీరామ్, బాలస్వామి, పెద్ద కురుమన్న,రాముడు,లక్ష్మణ్,గట్టు,నాగేష్,రవి, బాలస్వామి, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ టెస్టులు

బెల్టు గ్రేడింగ్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులు

పెబ్బేరు,మార్చి16 ప్రభాతవార్త:పెబ్బేరు మండలంలోని ఆదివారం పెబ్బేరులో బెల్ట్ గ్రేటింగ్ టెస్టులు నిర్వహించారు.ఆదివారం నిర్వహించిన బెల్ట్‌గ్రేటింగ్ టెస్టులు పెబ్బేరు జపాన్‌మోడల్ షటోకాయ్ విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.వీరిలో ఎల్లోబెల్ట్ విభాగంలో నిత్య,దైవిక్,ఈశ్వర్, వెంకటేష్,జగదీష్, ఈశ్వర్,జశ్విత,శ్రీధర్ , సిద్ధార్థ,దర్శిక, సాత్విక, శశి, భాగ్యశ్రీ, లక్ష్మణ్,శ్రీరామ్,సహస్ర, ఆరెంజ్ బెల్టు విభాగంలో ముకుంద,దేవంశ్, జస్వంత్,హీమాన్స్,మానస,జాహ్నవి,కార్తిక, గ్రీన్ బెల్ట్ విభాగంలో అఖిల్, గణేష్, కార్తికేయ, బ్లూ బెల్ట్ విభాగంలో, తనుష్ ,హరినాథ్, మెరూన్‌బెల్ట్ విభాగంలో మేఘన,వేదవతి,గౌతం,సింధు,నీరజ,బృందావనం,లక్కీ పాల్గొని గెలుపొందారని, బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డౌన్‌లో చందన రెడ్డి గెలుపొందారని వీరికి మాస్టర్ ఆరిఫ్ హుస్సేన్, కరాటే మాస్టర్ శ్రీనివాసులు, బెల్ట్ సర్టిఫికెట్లు అందజేశారని ఈ కార్యక్రమంలో భీష్మ, ట్వింకిల్ రెడ్డి, శ్యామ్, పవన్ కుమార్జోషికభవిత, చక్రధర్, తస్విన్ జ్ఞానేశ్వర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

సిపిఎం బృందం వార్డులలో పర్యటన

అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఒకటో వార్డులో పర్యటిస్తున్న సిపిఎం నాయకులు

అమరచింత, మార్చి 16 ప్రభాతవార్త : అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ఆయ వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఒకటవ వార్డులో సిపిఎం బృందం పర్యటించి ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి, జిఎస్ గోపి, సిపిఎం మండల నాయకులు బి.వెంకటేష్ మాట్లాడుతూ, వార్డులలో డ్రైనేజీ లేకపోవడం వల్ల మురుగునీరు షాదిఖానా దగ్గర నిలువ ఉండడం వల్ల దోమలు ఈగల వల్ల వార్డు ప్రజలు రోగాల పాడిన పడుతున్నారని వార న్నారు. డ్రైనేజ్ సమస్యను పరిష్కరించాలని అనేకమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే డ్రైనేజీ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫారం ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వెంటనే విద్యుత్ అధికారులు కంచె ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విష్ణు, చంటి, మల్లేష్, శ్రీను, అంజి, నరేందర్, రాజిక్, బుచ్చన్న, విష్ణు, జిలాని, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

లబోదిబో మంటున్న రైతన్నలు

వరి పంట ఎండిపోవడంతో దిగాలుగా కూర్చున్న రైతన్న

మద్దూర్, మార్చి16 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వరి పంటకు నీళ్లు సరిపోకపోవడంతో వరి పంట వేసిన రైతులు లబోదిబోమంటున్నారు. ఎండాకాలం ప్రారంభం కావడం వలన వ్యవసాయ బోర్లలో నీరు మందగించడం వలన వరి పంటకు సరిపడా నీరు అందకపోవడంతో వరి చేలల్లో పశువులను మేపుతున్నారు. ఎండాకాలం ప్రారంభ దశలో ఈ విధంగా ఉంటే ఈ ఎండాకాలం నీళ్లు లేక రైతులు పంటలు ఎలా పండించుకోవాలని వారి బాధలు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ఎంవిఎస్‌లో ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో అధ్యాపక విద్యార్థి బృందం

మహబూబ్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఎంవీఎస్ కాలేజ్ స్టడీసెంటర్‌లో పొలిటికల్ సైన్స్, ఫస్ట్ అండ్ సెకండ్ ఇయర్, విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆత్మీయ వీడ్కోలు సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఎంవీఎస్ కళాశాలలోని, కాన్ఫరెన్స్, హాల్‌లో ఫస్ట్ అండ్ సెకండ్ ఇయర్ పొలిటికల్ సైన్స్ స్టూడెంట్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంవిఎస్ కళాశాల ప్రిన్సిపల్ డా. పద్మావతి, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, సత్యనారాయణ గౌడ్‌లు మాట్లాడుతూ, ఈ స్టడీ సెంటర్‌లోనే పీజీని పూర్తి చేసుకున్న, పూర్వ విద్యార్థులే నేడు కౌన్సిలర్లుగా బాధ్యతలు నిర్వహిస్తూ వేలాదిమంది విద్యార్థులకు విద్యా బోధన చేయడం అభినందనీయమని అన్నారు అధ్యాపకులు, రాములు, నరసింహ చారి, మాలిక్ పాషా, ఎల్లప్ప, కిరణ్మయి, కృష్ణవేణిలు మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల, ఉన్నత విద్యను అభ్యసించలేక మధ్యలోనే చదువును మానేసిన విద్యార్థులకు ఉన్నత విద్యా చదవడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక వరమన్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ నుండి విద్యను అభ్యసించిన లక్షలాదిమంది విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార రంగాలలో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలిపారు, ఈ కార్యక్రమంలో స్టడీ సెంటర్ సిబ్బంది, రఘువర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, విద్యార్థులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, శంకర్ గౌడ్, రాఘవేందర్ రెడ్డి, రాధిక, యాదగిరి, అమృతం, మాధవి, రమేష్, శివకుమార్, కుర్మయ్య, సత్య కుమార్, సుధా, స్వాతి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రభుత్వంపై ఒత్తిడి

ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో పరిశీలిస్తున్న జేపీసీ రాష్ట్ర చైర్మన్

ఆత్మకూరు, మార్చి 16 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంతో పాటుగా ఆయా గ్రామాలలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ రాచాలా యుగంధర్ గౌడ్ అన్నారు. గత ఐదు రోజులుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చేపట్టినటువంటి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్ తో పాటుగా డంపింగ్ యార్డ్ మార్కెట్ యార్డులను పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆత్మకూరులోని ముప్పై పడకల ఆసుపత్రిలో పేరుకు మాత్రమే చెప్పుకోదగ్గరట్టుగా ఉందని కనీసం నలుగురు డాక్టర్లు కూడా ప్రజలకు వైద్య సేవలు అందించలేకపోతున్నారని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణానికి తక్షణమే ప్రభుత్వం స్పందించి 50 పడకల ఆసుపత్రి భవనాన్ని నిర్మింపజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా ఆత్మకూరు బస్టాండ్ పరిస్థితి అధ్వానంగా ఉందని ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆర్టీసీ బస్టాండ్ కు పూర్వవైభవం తీసుకురావాలని లేని పక్షంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలకు కొనుక్కుంటామని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా పట్టణంలో ప్రధాన వీధులపై మాత్రమే సిసి రోడ్డు నిర్మాణాలు చేపట్టి డ్రైనేజీ వ్యవస్థను అస్తవ్యస్తంగా వదిలేశారని పట్టణంలో ఎవరిని కదిలించిన డ్రైనేజీ వ్యవస్థ పై తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. మొత్తం నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, ఉమ్మడి జిల్లాకు చెందిన పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు తదితరులు ఆత్మకూర్ పట్టణం పై ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మార్నింగ్ కార్యక్రమానికి జేఏసీ పొలిటికల్ చైర్మన్ కు మహిళలు భారీగా స్వాగతం పలకడం విశేషం ఈ కార్యక్రమంలో పొలిటికల్ జేఏసీ నాయకులు మల్లేష్ గౌడ్, సత్యానంద్ ,స్వప్న యాదవ్ ,మహేందర్ నాయుడు తదితరులతో పాటుగా పలువురు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరులో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

గాంధీ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దృశ్యం

ఆత్మకూరు, మార్చి 16 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనే దేయంగా పాలన కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలు స్పీకరును అవమానించే విధంగా మాట్లాడడానికి నిరసిస్తూ ఆదివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టి బొమ్మను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దాహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పరమేష్ ,తులసి రాజు యాదవ్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ఏక వచనంతో పిలవడమే కాకుండా అవమానించే విధంగా వివరించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. తప్పు చేసిన ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాల్సింది పోయి జగదీశ్వర్‌రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్‌నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునివ్వడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాలన కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష పాత్ర పోషించకుండా కేవలం ఫామ్ హౌస్లకే పరిమితమై ఫోటోలకు ఫోజులు ఇవ్వడం ఇకనైనా మానుకోవాలని వారు హితోపలికారు. అంతకు ముందుగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కొద్దిసేపు ధర్నా నిర్వహించి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు రహమతుల్లా,నల్లగొండ శ్రీనివాసులు,మొగిలి గంగాధర్‌గౌడ్,మని వర్ధన్ రెడ్డి, దామోదర్ ,నాగేష్,రఫీక్,గాలి పంపు శ్రీనివాసులు ,రామలక్ష్మారెడ్డి, వెంకటేష్ తదితరులతో పాటుగా పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కూలు యూనిఫామ్‌ల తయారీ మహిళా సంఘాలకే

కార్యాచరణ షెడ్యూల్ విడుదల.. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే యూనిఫామ్ పంపిణీ చేయాలని లక్ష్యం

ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త : వేసవి సెలవుల అనంతరం పాఠశాలలు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు స్కూలు యూనిఫామ్‌లను అందజేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూల్‌ను విడుదల చేసింది. నేటి నుంచి తెలంగాణ చేనేత కో ఆపరేటివ్ సొసైటీ నుంచి నేరుగా మండల కేంద్రాలలోని ఎమ్మార్సీలకు వస్త్రాలను పంపిణీ చేయనున్నట్లు ఆదేశాలు వెలువరించారు. ఈనెల 17 నుంచి 20వ తేదీ వరకు విద్యార్థుల యూనిఫామ్‌ల తయారీ బాధ్యతలను స్థానికంగా మురికివాడల మహిళా సమాఖ్య,స్వయం సహాయక మహిళా సంఘాలను గుర్తించి స్కూల్ యూనిఫామ్ కుట్టే బాధ్యతలను మండల విద్యాధికారి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డిఆర్‌డిఏ మెప్మా ఏపీఎంలు తీసుకోవాలన్నారు. ఏ గ్రామాలలో ఏయే సంఘాలకు యూనిఫామ్‌లను కుట్టే బాధ్యతలను ఇచ్చారో నివేదిక రూపంలో ప్రభుత్వానికి సమర్పించాలన్నారు. ఈనెల 20 నుంచి కేటాయించిన స్వయం సహాయక బృందాలు ఆయా పాఠశాలలకు వెళ్లి విద్యార్థుల సరియైన కొలతలు తీసుకోవాలని ఆదేశించారు. 6 నుంచి 12 తరగతుల బాలికలకు పంజాబీ డ్రెస్‌తో పాటు వేస్ట్ కోట్ ను కుట్టించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నాలుగు నుంచి ఐదు తరగతుల విద్య బాలికలకు షర్టు విత్ స్కర్ట్ ఒకటి నుంచి మూడు చదివే బాలికలకు ఫ్రాక్ విత్ స్కార్ఫ్ కుట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బాలురకు ప్యాంటు షర్టు కింది తరగతులకు వారికి షర్టు షార్టు పాయింట్ కుట్టించాలని పేర్కొన్నారు. మండలంలో ఆయా యాజమాన్యాల కింద 10 తరగతి వరకు 2365 మంది విద్యార్థులు చదువుతున్నారు.11 నుంచి 12 వ తరగతిలో 144 మంది విద్యాభ్యాసం చేస్తున్నారు. 780 మంది బాలురు 1585 మంది బాలికలకు ఒక్కొక్కరికి రెండు జతల స్కూల్ యూనిఫామ్ లు కుట్టించే విధంగా ప్రభుత్వం ఆదేశించింది. వీటికోసం సుమారు రూజ 354750 ఖర్చు చేయనున్నారు. మే 31 నాటికి స్కూల్ యూనిఫాంలో తయారీ పూర్తయ్యే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. యూనిఫాంలో తయారీ పూర్తి అయిన వెంటనే జూన్ 1 నుంచి ఆయా పాఠశాలలకు చేరవేసే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని జూన్ 12న స్కూల్ విద్యార్థులందరికీ యూనిఫామ్‌లను పంపిణీ లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. స్కూల్ యూనిఫామ్‌ల పర్యవేక్షణకు జిల్లాస్థాయి మానిటరింగ్ అధికారిని జిల్లా కలెక్టర్ నియమించనున్నారు.

రైతు వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

ఆత్మకూరు, మార్చి 16 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతులను తీవ్ర ఇక్కట్లకు గురి చేస్తున్న విషయాన్ని తక్షణమే గుర్తించి రైతు వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటయ్య విజ్ఞప్తి చేశారు. ఆదివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వర్తక సంఘం భవనంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాలుగా ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రైతులు రైతు వ్యతిరేక చట్టాలను తక్షణమే రద్దు చేయాలని పోరాటాలు కొనసాగిస్తున్నప్పటికీ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం గత పార్లమెంటు ఎన్నికల సమయంలో రద్దు చేసినట్లు చేసి మళ్లీ అవే నల్ల చట్టాలను రైతులపై ప్రయోగించి రైతులను తీవ్ర ఈ కట్టకు గురి చేస్తున్న విషయాన్ని ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ వర్తింపచేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి నీటి వరకు కనీసం 50 శాతం కూడా పూర్తి చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని అంతేకాకుండా రైతు భరోసా నిధులను యుద్ధ ప్రాతిపదికన తక్షణమే విడుదల చేసి రైతులకు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం వనపర్తి జిల్లా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడుగా మాసన్న ,ఉపాధ్యక్షుడుగా భీమన్న ,ప్రధాన కార్యదర్శిగా రాబర్ట్ ,కోశాధికారిగా మాసప్ప, తదితరులతో కూడిన 15 మంది కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా ఆయన తెలిపారు, ఈ కార్యక్రమానికి వనపర్తి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రాబర్ట్ అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సిపిఐ నాయకులు నరసింహ శెట్టి, మోష ,భరత్ తదితరులతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

బండలాగుడు పోటీలను ప్రారంభించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి

ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త : మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం అంతర్రాష్ట్ర వృషభరాజుల బండలాగుడు పోటీలను నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం పోటీలు పూర్తయ్యేంత వరకు ఆలయ ప్రాంగణంలో పోటీలను తిలకించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు ప్రోత్సాహకాలు అంద జేశారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు...

మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గత ఆరు రోజుల నుంచి జరిగిన బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. రోజువారి కార్యక్రమాలు చేపడుతూ కళ్యాణోత్సవం, రథోత్సవం, దీపోత్సవము తదితర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమాలు తిలకించేందుకు, బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి ఆలయ కమిటీ చైర్మన్ వేముల నరసింహారావు, పాలకమండలి సభ్యులు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ముఖ్య కార్యనిర్వాహణాధికారి నరసింహులు తెలిపారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాలు జరిగిన కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ముగింపు రోజైన ఆదివారం బిఎంఆర్ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రొఫెటర్ , మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ అనంత ఇంద్రసేనారెడ్డి వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఈఓ పేర్కొన్నారు. 13 గురువారం జరిగిన స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు వచ్చిన భక్త జనానికి శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ బీర మాధవరెడ్డి సహకారంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఇఓ నరసింహులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పోలీస్ బందోబస్తు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలకు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై వెంకట్ రెడ్డి, ఎఎస్ఐ బ్రహ్మయ్య, రెడ్యానాయక్‌ల ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్

డోలారోహణ కార్యక్రమంలో పాల్గొన్న సత్తూర్ బస్వరాజ్‌గౌడ్

భూత్పూర్,మార్చి16,ప్రభాతవార్త:భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు గోప్లాపూర్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసీ మేకల సత్యనారాయణ మనుమడి డోలారోహణ కార్యక్రమంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరై చిన్నారి బాలుడిని దీవించి వారి తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, మొల్గర నర్సింహులుగౌడ్,మొహ్మద్ సాధిక్,గడ్డం రాములు,గడ్డం ప్రేమ్‌కుమార్,సత్తూర్ సురేష్‌గౌడ్,రాము రాథోడ్,గడ్డం యాదయ్య, వడ్ల బ్రహ్మయ్య,సత్తూర్ సదానంద్‌గౌడ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,మూష సాయిలు,పులగుర్ల మల్లేష్,సత్తూర్ తిరుపతయ్యగౌడ్,సత్తూర్ కృష్ణయ్యగౌడ్‌లతో పాటు బీజేపీ నాయకులు పట్నం శ్రీశైలం,ఎంకంపల్లి మల్లేష్,పట్నం రాములు తదితరులు హాజరై చిన్నారి బాలుడిని ఆశీర్వదించి వాణ కుటుంబు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు

జన్మదిన శుభాకాంక్షలు

తెలియజేసిన మక్తల్ బిఆర్ఎస్ నాయకులు

జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మక్తల్ టౌన్,16 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డా.శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మహబూబ్‌నగర్ పట్టణంలో వారిని కలిసి శాలువా పూలమాల బొకేలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నరసింహ గౌడ్ సీనియర్ నాయకులు కె. శ్రీనివాసులు గుప్తా, మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అశోక్ కుమార్ గౌడ్, బండారు ఆనంద్, ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

ఏపీ మంత్రిని కలిసిన

టెలికాం బోర్డు మెంబర్

ఇటిక్యాల,మార్చి 16 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్యం ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్‌ను తెలంగాణ రాష్ట్ర టెలికం సలహా బోర్డు కమిటీ సభ్యులు అలంపూర్ ఇస్మాయిల్ కలిశారు. ఆదివారం కర్నూల్ పట్టణ కేంద్రంలోని మంత్రి టీజీ భరత్ నివాసంలో మంత్రిని టెలికం బోర్డు మెంబర్ ఇస్మాయిల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రితో చర్చించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోక

కర్నూలులో ఆరోగ్య సేవలు..

రెండు లక్షల రుణమాఫీని ప్రభుత్వం అమలు చేయాలి

శాసనమండలిలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

శాసనమండలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి

ఇటిక్యాల, మార్చి16 ప్రభాతవార్త: రాష్ట్ర శాసనమండలిలో శనివారం జరిగిన గవర్నర్ బడ్జెట్ ప్రసంగం ధన్యవాద తీర్మానంపై ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అల్లంపూర్ నియోజకవర్గానికి చెందిన రైతులు కర్నూలు పట్టణంలోని వివిధ బ్యాంకులలో రుణం తీసుకున్నారని వారికి రూ.2 లక్షల రుణమాఫీ కావడం లేదని గత కెసిఆర్ ప్రభుత్వంలో రూ.1 లక్ష రుణమాఫీ జరిగిందని అందుకు తప్పకుండా 2 లక్షల రుణమాఫీ కూడా జరిగేలా ప్రభుత్వం చూడాలని శాసనమండలి స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. అలాగే జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు కర్నూలు పట్టణానికిదగ్గరలో ఉంటున్నారని అందులో అల్లంపూర్ నియోజకవర్గం, గద్వాల నియోజకవర్గ ప్రజలు దగ్గర్లో ఉన్న కర్నూలు పట్టణానికి చికిత్సల కోసం ఆస్పత్రులకు వెళ్తున్నారని వారికి కర్నూలులో ఉచిత ఆరోగ్యశ్రీ సేవలు అందడం లేదని ప్రభుత్వం ముందుకు వచ్చి ఆరోగ్యశ్రీ సేవలు ఉచితంగా అందేలా చూడాలని స్పీకర్ దృష్టికి తెచ్చారు. అంతేకాక ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్సీగా తాను అలంపూర్ ఎమ్మెల్యే విజయ్యుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాదు బెంగుళూరు ప్రాంతాలలో ఆ రాష్ట్ర ప్రజలకు ఉచితంగా ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న జీవోను కూడా ముఖ్యమంత్రికి ఇచ్చామని శాసనమండలి స్పీకర్ దృష్టికి తెచ్చారు. అలాగే అల్లంపూరు నియోజకవర్గ రైతులు కర్నూలు బ్యాంకులలో తీసుకున్న రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ఎమ్మెల్యే విజయుడు సంబంధిత వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకుపోయిన ఆ మంత్రి రుణమాఫీ కాదని చెప్పినట్లు బ్యాంకు అకౌంట్‌లు ఎక్కడైనా ఉండవచ్చని రైతుల భూములు తెలంగాణ ప్రాంతంలోనే ఉన్నాయని గుర్తు చేస్తూ ప్రభుత్వం ముందుకు వచ్చి ఆ రైతులకు రుణమాఫీ జరిగేలా చూడాలని శాసనమండలి స్పీకర్‌ను కోరారు. అల్లంపూర్ నియోజకవర్గంలో రైతులు పంటలు పండించి మార్కెట్లలోకి ధాన్యం తరలించాలన్న రోడ్లు పాడైపోయాయని రోడ్ల అభివృద్ధికి సంబంధించిన మంత్రి సీతక్క ప్రత్యేక దృష్టిసారించి నిధులు మంజూరు చేసి రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.గవర్నర్ ప్రసంగంలో రోడ్ల అభివృద్ధి మౌలిక వసతులపై ప్రభుత్వం స్పందన కనిపించలేదన్నారు.

38 కోట్లతో అలంపూర్‌లో అభివృద్ధి పనులు

మొదటి పేజీ తరువాయి భాగం..

చెప్పారు. అదేవిధంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు హామీ ఇచ్చిందని వాటిలో ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రూ. 500 గ్యాస్ సబ్సిడీ, రైతులు అమ్మిన వడ్లకు రూ. 500 బోనస్ రూ. 10 లక్షలతో ఆరోగ్యశ్రీ సేవలు వంటివి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రజలందరికీ అమలు చేస్తుందని నియోజకవర్గంలో ఆర్డీఎస్ ప్రాజెక్టు, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, నెట్టెంపాడు ప్రాజెక్టు కింద ప్యాకేజీ పనులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేసి అల్లంపూర్ నియోజకవర్గం చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు అలాగే రోడ్ల అభివృద్ధి కోసం వంటి వాటిపై దృష్టి పెట్టి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో తాను ఓడిన గెలిచిన నియోజకవర్గ అభివృద్ధి ప్రజలకు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు కృషి చేస్తానని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, అల్లంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, జిల్లా టెలికం బోర్డు సభ్యులు ఇస్మాయిల్, లక్ష్మీనారాయణ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి, వెంకటేష్ యాదవ్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కొప్పుల ప్రభాకర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, జయ చంద్రారెడ్డి, నర్సి రెడ్డి, రాజకుమార్, మధు నాయుడు, స్వాములు, జోగులాంబ ఆలయ ధర్మకర్త సభ్యులు జగన్మోహన్ నాయుడు, దేవేంద్ర, వెంకటేష్, శీను, నరసన్ గౌడ్, మైనర్ బాబు మునగాల గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో

చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం

మొదటి పేజీ తరువాయి భాగం..

లభిస్తే మాత్రం ప్రపంచస్థాయిలో ప్రత్యేక స్థానం వీటికి దక్కుతుందని, ప్రపంచ పటంలో ముడ్‌మల్ పేరు నిలుస్తుందన్నారు. అప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వీటికి ప్రాధాన్యం ఉంటుందని, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు ఉద్యోగ అవకాశాలు, మౌలిక వసతులు మెరుగవుతాయని, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. నిలువురాళ్ల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, పర్యాటక, చారిత్రక, పరిశోధన కేంద్రంగా తీర్చిదిద్దుతామని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్, తెలంగాణ హెరిటేజ్‌శాఖ, టిటా గ్లోబల్ ట్రస్ట్ సహకారం వల్లే నిలువు రాళ్ళకు ఈ గుర్తింపు లభించిందని వెల్లడించారు. ఈ ప్రాంత అభివృద్ధి, శాశ్వత గుర్తింపు కోసం తదుపరి కార్యాచరణ ప్రణాళిక, తదితర అంశాలపై త్వరలోనే ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ఈ సైట్‌లో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్, ఖగోళ శాస్త్ర విభాగ ప్రొఫెసర్ రుక్మిణి, డోసియర్ ఆర్కిటెక్ట్ నిపుణుడు సూర్యనారాయణ, హెరిటేజ్ విభాగ అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, రీసెర్చ్ స్కాలర్ డా. ప్రవీణ్, ఆర్డీఓ రాంచందర్ నాయక్, డిఎస్పీ నల్లపు లింగయ్య, టిటా గ్లోబల్ ట్రస్ట్ నిర్వాహకులు సందీప్ మక్తలా, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ ఎమ్మెల్యే దిష్టి బొమ్మను దగ్ధం..

కల్వకుర్తి, మార్చి 16 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గౌరవ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానించే రీతిలో ప్రవర్తించడంతో టిపిసిసి, సిఎల్పీ ఆదేశాల మేరకే స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రంలో పాలమూరు చౌరస్తాలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, నాయకులు పుస్తకాల రాహుల్ దామోదర్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాలలో దొంగతనం చేస్తున్న దొంగ అరెస్ట్

వెల్దండ, మార్చి 16 ప్రభాతవార్త: దేవాలయాల్లో దొంగతనం చేస్తూ పట్టుబడిన వ్యక్తిపై కేసు నమోదుచేసి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ తెలిఎ న వివరాల ప్రకారం... జడ్చర్ల ప్రాంతానికి చెందిన అరుణ్‌కుమార్, కల్వకుర్తి గ్రామానికి చెందిన రామాంజనేయులు ఇద్దరు కలిసి గత కొన్నిరోజులుగా వివిధప్రాంతాలలోని ఆలయాలలో దొంగతనాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే వెల్దండ మండలంలోని చౌదర్‌పల్లి గ్రామంలోని శివాలయంలో తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో హుండీ దొంగతనం చేశారు. ఇట్టి కేసులో అరుణ్‌కుమార్‌ను ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, ఇతని వద్ద నుంచి షాద్‌నగర్‌లో దొంగిలించిన బైక్‌ను మరియు హుండీని స్వాధీన పర్చుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మరొక వ్యక్తి అయిన రామాంజనేయులు పరారీలో ఉన్నాడు. వీరిద్దరి పైన గతంలో పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం అరెస్టు కాబడిన అరుణ్ కుమార్ షాద్‌నగర్‌లోని బైకు దొంగతనం కేసులో మరియు ఇబ్రహీంపట్నంలోని దొంగతనం కేసుల్లో పరారీలో ఉన్నాడు.

కెసిఆర్‌ను కలిసిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, మార్చి 16 ప్రభాతవార్త: మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ శ్రీనివాస్‌గౌడ్‌కు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్, మాజీ ఎంపీపీ సుధాశ్రీ తదిత రులు పాల్గొన్నారు. మయూరి పార్క్ వద్ద గౌడ సంఘం నాయకులు, బైపాస్ రహదారి వద్ద ఎదిర నాయకులు నిర్వహించిన పుట్టిన రోజు వేడుకల్లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. అనం తరం పార్టీ ఆఫీస్ న్యూటౌన్ లో ఏర్పాటు చేసిన వేడుకలకు వచ్చిన ఆయనకు పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. రాన్నున్న రోజుల్లో పార్టీ అధికారంలోకి వస్తుందని శ్రీనివాస్ గౌడ్ చెప్పారు. తప్పుడు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు.

దుందుభి ఇసుక దుమారం

గ్రామాల మధ్య ఇసుక చిచ్చు..?

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం...

ఉప్పునుంతల, మార్చి 16 ప్రభాతవార్త : మండల పరిధిలో ప్రవహిస్తున్న దుందుభి వాగు నుంచి తరలిస్తున్న ఇసుక దుమారం చెలరేగి గ్రామాల మధ్య వైరం నెలకొంది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి మైనింగ్ శాఖపై జరిపిన సమీక్షలో అక్రమ మైనింగ్ తవ్వకాలను ఇసుక రవాణాను అడ్డుకునేందుకు ఆదేశాలు ఇవ్వడంతో జిల్లా ఉన్నతాధికారులు దుందుభి వాగు పరిధిలోని మొల్గర గ్రామ సమీపంలో ఉన్న ఇసుక రీచులను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌లు సందర్శించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. దుందుభి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. వారం రోజులు పరిమితి దాటక ముందే దుందుభి వాగు నుంచి ఇసుక రవాణా నిలిచిపోవడంతో ప్రభుత్వ పనులకు, గృహ నిర్మాణాలకు ఇసుక డిమాండ్ పెరిగింది. దీంతో ఉన్నతాధికారులు గుర్తించిన ఇసుక రీచ్‌ల ద్వారానే స్థానిక అధికారుల అనుమతులతో ఇసుక రవాణా చేసుకోవచ్చని నిర్ణయించారు. కానీ మండలం

గ్రామాలలో చిచ్చు పెడుతున్న మొల్గర దుందుభి వాగు

లోని ఓ గ్రామ సమీపాన ప్రవహిస్తున్న వాగులో దుందుభి వాగులో మూడు ఇసుక రీచులను గుర్తించి అక్కడి నుంచి ఇసుక రవాణాకు అనుమతులు ఇచ్చారు. దీన్ని ఆసరాగా చేసుకొని ఆ గ్రామ ట్రాక్టర్లే యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నాయని మరో గ్రామ ట్రాక్టర్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామ ట్రాక్టర్లను ఇసుక రీచ్‌ల వద్ద నిలిపివేసి, ఇసుక లోడింగ్ కాకుండా కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వాగులో ఓ గ్రామ ట్రాక్టర్లకి ప్రాధాన్యతనిచ్చి ఇతర గ్రామాల నుంచి వచ్చిన ట్రాక్టర్లను నిర్లక్ష్యం చేస్తున్నారని గుర్రుగా ఉన్నారు. ఇదే విషయంపై ఇరు గ్రామాల ట్రాక్టర్ యజమానుల మధ్య వాగ్వాదం చోటు చేసుకున్నట్టు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఇసుక దుమారం చిలికి చిలికి గాలి వానలా ఘర్షణకు దారి తీసినట్లు సమాచారం. ప్రభుత్వ అభివృద్ధి పనుల పేరిట అనుమతులు పొంది ఇసుక రవాణాను తరలిస్తున్నారు. ఇసుక అనుమతుల విషయంలో చూపిన శ్రద్ధ ఇసుక రవాణాపై పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా తవ్వకా లు జరిపి ఇసుకను తరలిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యంత్రాలతో ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని స్థానికులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని మండల బిజెపి నాయకులు ఇటీవల తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అనుమతులు ఒకచోట పొంది మరొకచోట ఇసుకను డంపు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు అధికారుల పర్యవేక్షణ, లేకపోవడం స్థానిక నాయకుల అలసత్వం కారణంగానే ఇసుక దుమారం చెలరేగినట్లు పలువురు అభిప్రాయపడుతున్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ఇసుక అక్రమ రవాణాపై దృష్టి సారించే నాయకులు గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, నివారించే అధికారులు చొరవ తీసుకొని ఇసుక దూమారం గ్రామాలలోకి వాగ్వాదాలకు గురికాకుండా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అగ్నిపథ్ స్కీం క్రింద అగ్ని వీర్ రిక్రూట్మెంట్

వనపర్తి క్రైమ్, మార్చి16 ప్రభాతవార్త : అగ్నిపథ్ స్కీం క్రింద అగ్ని వీర్ రిక్రూట్మెంట్ ఆర్‌టిజి 2025,26 కొరకు తెలంగాణలోని 33 జిల్లాల నుండి అవివాహిత పురుష అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాయిన్ఇండియనార్మీ.ఎన్ఐసి.ఇన్ అధికారిక వెబ్ సైట్లో ప్రారంభమైంది. అగ్నివీర్ లోని వివిధ కేటగిరీల కింద నియామకాలు జరుగుతాయి. ఈ నియామక ప్రక్రియకు మార్చి 12వ తేదీ నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరుగుతుంది. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ క్లర్క్ లేదా స్టోర్ కీపర్, అగ్నివీర్ ట్రేడ్స్ మెన్, వంటి వివిధ కేటగిరీలలో నియామకాలు జరుగుతాయి. అగ్నివీర్ జనరల్ డ్యూటీకి పదవ తరగతిలో 45 శాతం మార్కులతో పాసైన విద్యార్థులు అర్హులు. అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ విభాగంలో 50 శాతం మార్కులతో పాసైన విద్యార్థులు అర్హులు. అగ్నివీర్ క్లర్క్ కేటగిరి కింద ఇంటర్లో ఏదైనా గ్రూపు నుండి 60 శాతం మార్కులతో పాసైన విద్యార్థులు అర్హులు. అగ్నివీర్ ట్రేడ్స్ మెన్ కింద 60 శాతం మార్కులతో పదవ తరగతి పాసైన విద్యార్థులు అర్హులు. అగ్ని వీర్ రిక్రూట్మెంట్లో పాల్గొనే విద్యార్థుల వయస్సు 17 1/2 సంవత్సరాల నుండి 21 సంవత్సరాల వరకు ఉండాలి. ఈ నియామక ప్రక్రియ రెండు ఫేజ్ లలో ఉంటుంది మొదటి ఫేజ్‌లో కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ 200 మార్కులకు ఉంటుంది. రెండవ ఫేజ్‌లో రిక్రూట్మెంట్ ర్యాలీ ఉంటుంది.ర్యాలీలో రన్నింగ్ మరియు శారీరక పరీక్షలు నిర్వహించబడుతాయి. దరఖాస్తు చేసుకోవడానికి రూ. 250 రుసుముంటుంది. ఈ పరీక్ష జూన్‌లో నిర్వహించబడుతుంది.అగ్నివీర్ నియామకాలు పూర్తిగా మెరిట్ బేస్ పైన నిర్వహించబడుతాయి. కృష్ణ ఆదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆదేశానుసారం ఆసక్తి కలిగిన ఇంటర్మీడియట్ విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాయిన్ఇండియనార్మీ.ఎన్ఐసి.ఇన్ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

జగదీశ్వర్‌రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

వెల్దండ, మార్చి16 ప్రభాతవార్త: శాసనసభ మౌళికసూత్రాలను తుంగలో తొక్కినియంత భావజాలంతో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను అవమానించేలా మాట్లాడిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్‌నాయక్‌లు డిమాండ్ చేశారు.ఆదివారం మండలకాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి,ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి సంయుక్త పిలుపుమేరకు హైద్రాబాద్-శ్రీశైలం జాతీయరహదారిపై రాస్తారోకో నిర్వహించి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా యెన్నం భూపతిరెడ్డి, మోతీలాల్‌నాయక్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజ్యంగ సూత్రాలతో పనిలేకుండా గడిలా దొర కేసీఆర్ ఆదేశాలతో ఫ్యూడల్ భావజాలంతో పనిచేస్తూ ప్రజాస్వామ్య విలువలను గాలికి వదిలేసి అహంకార ధోరణితో స్పీకర్ కూర్చీనే కాకుండా స్పీకర్ గడ్డంప్రసాద్‌ను అవమానించే రీతిలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటని వారు ఆరోపించారు.ప్రమాణ పూర్వకంగా ప్రజాస్వామ్య విలువలను, రాజ్యంగ స్ఫూర్తిని కాపాడతానని ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దానికి విరుద్ధంగా కుల అహంకారంతో దళిత వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ స్పీకర్ ఉండటాన్ని జీర్ణించుకోలేని బిఆర్ఎస్ అధి నాయకత్వ(కెసిఆర్)ఆదేశాల మేరకే స్పీకర్‌ను అవమానించే పంథాను అసెంబ్లీ వేదికగా ఎంచుకున్నారని వారు తెలిపారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి అడ్డగోలు వాదనలతో లొల్లిని సృష్టిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజాక్షేత్రంలో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని వారు దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తక్కళ్ళపల్లి శేఖర్, ఎర్ర శ్రీను ముదిరాజ్, పుల్లయ్య, కడారి శ్రీనివాస్ యాదవ్, భరత్ గౌడ్, కాడురాంనాయక్, లాల్ నాయక్,రామస్వామి,అరుణ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

35 లక్షలతో సిసి రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు, మార్చి16 ప్రభాతవార్త : పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన పలువురు రైతుల పశుగ్రాసం గత వారం రోజుల క్రితం ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. అదే రోజు విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి ఫోన్లో బాధితులను పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం గ్రామానికి వెళ్లిన ఎమ్మెల్యే మేఘారెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. బాధిత కుటుంబాలైన మాసులు, వెంకటయ్య, కృష్ణయ్య, బాలమసి లతో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. పశువులకు గ్రాసం ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో 35 లక్షలతో సిసి రోడ్లు 10 లక్షలతో డ్రైనేజీలకు భూమి పూజ చేసిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి సీస్ రోడ్డు వేసే కాంట్రాక్టర్లకు నాణ్యతగా వేయాలని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో పెబ్బేరు మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి, గుమ్మడం రాంరెడ్డి, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, యాపర్ల రాంరెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, కురుమూర్తి, సాయి చరణ్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్లకు భూమి పూజ చేస్తున్న వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇల్లు : ఎమ్మెల్యే రాజేశ్వర్ రెడ్డి

తెలకపల్లి, మార్చి 16 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన నిరుపేదలకే ఇవ్వనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా గట్టునెల్లికుదురు గ్రామంలో ప్రయాణ ప్రాంగణం, సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు రూ. 50 లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఉన్నదని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, రైతు భరోసా తదితర పథకాల అమలు పరుస్తుందని అన్నారు. గట్టు నెల్లికుదురు గ్రామానికి సంబంధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ నాయకులు చెన్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ బలరాం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మండల పరిధిలోని పెద్దపల్లి, చిన్నముదునూరు గ్రామాలలో వివిధ శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఈడి ఎస్సీ కార్పొరేషన్ రామ్ లాల్, హౌసింగ్ డిఈ హరి నాయక్, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపిఓ వెంకట్, పంచాయతీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

సహాయక బృందాలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలి

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నాగర్ కర్నూల్ ప్రతినిధి, మార్చి 16 ప్రభాతవార్త: ఎస్ఎల్‌బిసి టన్నెల్ సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాలకు అందిస్తున్న వసతి సదుపాయాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. దోమల పెంటలోని జడ్పిహెచ్ఎస్, యుపిఎస్ స్కూల్, స్పోర్ట్స్ క్లబ్, ఈగల పెంటలోని జిమ్ సెంటర్, కళాభారతి, పటేల్ హాల్, ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన వసతి సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మార్పులను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు. సహాయక సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఆహార, తాగునీరు, మెడికల్ సదుపాయాలు, రక్షణ సామాగ్రి వంటి అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగేలా సిబ్బందికి అవసరమైన ప్రత్యేక పౌష్టికాహారం, వైద్య సేవలు, అవసరమైన సాధనాలు, ప్రత

అసెంబ్లీ స్పీకర్ ను దూషించడం అప్రజాస్వామికం

నందిగామలో బిఆర్ఎస్ మాజీ మంత్రుల దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన దృశ్యం

నందిగామ, మార్చ్ 16, ప్రభాతవార్త : అసెంబ్లీ స్పీకర్ పట్ల అమర్యాదగా ప్రవర్తించిన మాజీమంత్రి జగదీశ్ రెడ్డి తీరు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు ధ్వజమెత్తారు. అసెంబ్లీలో దళితుడిగా ఉన్న స్పీకర్ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన జగదీష్ రెడ్డి దూకుడును నిరసిస్తూ ఆదివారం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టల రాములు ఆధ్వర్యంలో నందిగామ పాత జాతీయ రహదారిపై మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. బిఆర్ఎస్ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు హల్చల్ సృష్టించారు. ధర్నాలో మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, దేవల్లె కుమార్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు సి నర్సింలు, చినంతర గారి మల్లేష్ , పసుల బుచ్చయ్య, కావలి కృష్ణ, సీతారాం, జ్ఞానేశ్వర్, రూప్ సింగ్, పాత్లావత్ శీను నాయక్, మంకాల శ్రీశైలం, నవపేట్ రవీందర్ గౌడ్, బొమ్మగల్ల నరసింహులు, చిందం నరసింహులు, సత్యనారాయణ గౌడ్, ఆవుల మంద శివ, కుందారం వెంకటరెడ్డి, బి జంగయ్య గౌడ్, ఏకుల అంజయ్య, కేశమోని ఆంజనేయులు, శివగళ్ళ సుమన్, సప్పిడి మహేష్, బొమ్మ గళ్ళ లింగం తో పాటు భారీ సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మిత్రునికి బాల్య మిత్రుల చేయూత

ఆమనగల్లు, మార్చి 16, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాల పాలైన ఆసుపత్రి పాలైన మిత్రునికి బాల్యమిత్రులు అండగా నిలిచారు. మెరుగైన వైద్యం పొంది త్వరగా కోలుకోవాలని ప్రార్థించి ఆర్థిక సహాయం అందజేశారు. వివరాలలోకి వెళితే ఆమనగల్లు మున్సిపాలిటీపరిధిలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక ఈదయ్యఈ మధ్య మైసిగండి మైసమ్మ దేవాలయం వద్ద రోడ్డు ప్రమాదానికి గురైనాడు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలకు గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. క్షతగాత్రుడు ఆర్థిక సమస్యలు ఎదుర్కోవడంతో విషయం తెలుసుకున్న 1988-89 పదవ తరగతి బ్యాచ్ బాల్యమిత్రులు చలించి మానవతా దృక్పథంతో ఈదమయ్యకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చారు. ఈ మేరకు ఆదివారం నగరంలోని ఓవైసీ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మిత్రుని కలుసుకుని పరామర్శించారు. అనంతరం వారు సమకూర్చుకున్న రూ. 50,000 నగదును బాధిత కుటుంబానికి అందజేసి మానవత్వాన్ని చాటారు. ఇబ్బందుల్లో ఉన్న మిత్రునికి అండగా నిలిచిన బాల్య మిత్రులను పట్టణ ప్రజలు ప్రశంసించారు.

ఆమనగల్లులో కాంగ్రెస్ నిరసన

ఆమనగల్లు, మార్చ్ 16, ప్రభాతవార్త: అసెంబ్లీ సమావేశం సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి వ్యవహరించిన తీరును ఖండిస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. టిపిసిసి పిలుపుమేరకు డిసిసి అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి ఆదేశానుసారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు తెలగమల్ల జగన్, పట్టణ అధ్యక్షుడు పసుపుల మానయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పట్టణంలోని రాజు చౌరస్తా కూడలిలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ మేరకు జగన్ మాట్లాడుతూ అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ విచక్షణ కోల్పోయి రాజ్యాంగ విరుద్ధంగా ప్రవర్తిస్తుందని, కాంగ్రెస్ ప్రజా పాలనను చూసి జీర్ణించుకోలేక అధికార దాహంతో విషం కక్కుతుందని ఆరోపించారు. స్పీకర్ దళితుడు కావడంతోనే మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి అహంకారంతో ఏక వచనం గా సంబోధించి అవమానపరిచాడని జగన్ ఆరోపించారు. దళితుల పట్ల వివక్ష చూపితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ ఎంపీపీ అనిత విజయ్, జిల్లా నాయకులు కృష్ణ నాయక్, అలీం, కాలే మల్లయ్య, సీనియర్ నాయకులు

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీఠ !

మహిళ మెగా జాబ్ మేళాకు మంచి స్పందన

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

తాండూరు, మార్చి 16, ప్రభాతవార్త : మహిళ అభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీఠ వేయడం జరుగుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంఎన్సీ ఫాక్స్ కాన్ సంస్థ సౌజన్యంతో మహిళలకు మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు తాండూరు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి సుమారు 400మంది మహిళలు తరలివచ్చారు. పాక్స్ కాన్ కంపెనీ ప్రతినిధులు అన్ని అర్హతలు ఉన్న మహిళలకు ఇంటర్వ్యూలు నిర్వహించి సుమారు 200మంది మహిళలను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ప్రపంచాన్ని జయించాలని అన్నారు మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగితేనే ఇళ్లు, కుటుంబాలు బాగుపడుతాయని తెలిపారు. జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన మహిళలలు బాధ్యతగా పనిచేసి తమ ఉనికి చాటాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడా మహిళల అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తుందని తెలిపారు. అమ్మ ఆదర్శ కమిటీలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో పాటు ఆర్టీసీలో అద్దె బస్సులను అందించి మహిళల అభివృద్ధికి ప్రాధాన్య ఇస్తుందని గుర్తు చేశారు. పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎంఎన్సీ ఫాక్స్ కాన్ సంస్థ ప్రతినిధులు, మహిళలలు పాల్గొన్నారు.

అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ధారాసింగ్

తాండూరు, మార్చి 16, ప్రభాతవార్త : వికారాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులుగా పెద్దెముల్ మాజీ జెడ్పిటిసి ధారా సింగ్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా లొంగ నర్సింలు, గౌరీశంకర్, నరేందర్ నాయక్‌లను నియమించారు.

వికారాబాద్ జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సమావేశాన్ని ఆదివారం తాండూరు పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడిగా తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పగడాల వెంకటేశ్వర్‌రెడ్డి, రిటర్నింగ్ అధికారిగా ఫిజికల్ డైరెక్టర్ గోపాల్‌లు పాల్గొన్నారు. జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులుగా ధారాసింగ్‌తో పాటు ప్రధాన కార్యదర్శిగా మధు, ఉపాధ్యక్షులుగా లొంక నర్సింలు, గౌరీ శంకర్, నరేందర్ నాయక్, కోశాధికారిగా రాములు, సహ కార్యదర్శిగా ఎం రామును ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రిటైర్డ్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గౌరీ శంకర్‌ను ఘనంగా సన్మానించారు. సుమిత్రా రాథోడ్, ఫిజికల్ డైరెక్టర్‌లు గోపాల్, హరికృష్ణ, మధు, బుగ్గప్ప, రాధాకృష్ణ, రవి కుమార్, అజీజ్, బాలమణి, మల్లేష్, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ లక్ష్యం

ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జిల్లెడుచౌదరిగూడ, మార్చి 16,ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అలాగే అంతర్గత మురుగుకాలువ తదితర పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయమంలో రాష్ట్రం తీవ్ర ఇబ్బందులో కూరుగుపోయిందని అన్నారు. కల్లబొల్లు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రజలకు చేసిందేమి లేదని అన్నారు. పదేళ్లు పరిపాలించిన వారు ప్రజలకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలతో పాటు కల్పిత మాటాలు చెప్పి పబ్బం గడిపారని పెర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు మహిళలకు ఉచిత బస్సు, సబ్సిడి గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ సరఫర, రుణమఫి, రైతు బరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కూడ పూర్తి కాకుండానే అనేక పథకాలు అమలు పరిచినట్లు ఆయన తెలిపారు. రోబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడంతో పాటు మరిన్ని కొత్త పథకాలు అమలు పరిచనున్నట్లు ఆయన పెర్కొన్నారు. కాంగ్రెస్ పార్టికి అధికారం రావడం గొప్పది కాదు ప్రజలకు సేవ చేయడమే గొప్పపని అని ఆయన అన్నారు. పేద ప్రజలను ఉన్నత స్థానంలో నిలిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కృషి చేస్తుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి జరిగిందని ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందుతాయని ఎవ్వరు ఎలాంటి అపోహాలకు పోవద్దని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఎసిఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, ఎంపిఓ హన్మంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు. కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటనర్సింహారెడ్డి, బీసి సెల్ తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, నాయకులు అంజనేయులు, రాంచంద్రయ్య, బాల్‌రాజు, గోపాల్, శ్రీనివాస్, గిరిధర్, ఎల్లేశ్వర్, నర్సింహులు, రజిత, కావలి యాదయ్య, భాస్కర్, చందునాయక్, తదితరులు పాల్గొన్నారు.

గొడవలో ఐదుగురిపై కేసు నమోదు

ఘట్‌కేసర్‌రూరల్, మార్చి16, ప్రభాత వార్త: సంస్కృతి టౌన్‌షిప్‌లో శనివారం రాత్రి ఇరు వర్గాల మధ్యన జరిగిన చిన్నపాటి గొడవ చినికిచినికి పెద్దదై సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణతో పాటు మొత్తం ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు అయిన సంఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు స్థానిక పోలీసుల కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. కాలనీలో అద్దెకు నివాసం ఉంటూ హోటల్ నడుపుకుంటున్న బండారి ఉమరాణిని సొసైటీ ఉపాధ్యక్షుడు సత్యనారాయణ దాడి చేసి కొట్టడంతో పాటు ఈ సంఘటనలో పాల్గొన్న మరో నలుగురిపై బాధితురాలు పోలీసులను అశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ జరిపి సొసైటీ ఉపాధ్యక్షుడుతో పాటు కార్యదర్శి ప్రియదర్శిని, అనిల్, శశితో పాటు విమలపై మొత్తం ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు.

ఉద్యోగాల్లో మాదిగలకు న్యాయం చేయాలి

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 16 : తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా, ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ చేయడం దారుణమని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ విమర్శించారు. షాద్‌నగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు చేపట్టిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు హాజరైన ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నరసింహ్మ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన సీఎం ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్‌కు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేస్తామని అసెంబ్లీలో హామీ ఇచ్చారని, ఆ హామీని అమలులోకి తీసుకురాకుండా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసి మాదిగలకు అన్యాయం చేశారని ఆరోపించారు. అసెంబ్లీలో చట్టం చేస్తానని చెబుతూనే మరోవైపు వర్గీకరణ అమలు చేయకుండా ఉద్యోగ ఫలితాలు విడుదల చేస్తూ ద్వంద వైఖరి అవలంభిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలకు, చేతలకు పొంతల లేదని అన్నారు. ఎస్సీ రిజర్వుడు ఉద్యోగాలన్నీ మాల సామాజిక వర్గానికి దోచిపెట్టడానికే రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిన మాదిగలకు మరొకసారి గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఉద్యోగాల్లో అన్యాయం చేయాలని చూడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. వెంటనే అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని ఆమోదించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ అవకాశాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమల్లోకి తీసుకువచ్చేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

కొందుర్గు, ప్రభాతవార్త, మార్చి 16 : క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తామని కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ అన్నారు. ఆదివారం జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 1వ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు శ్రీధర్ రెడ్డి, రామకృష్ణ, చిప్ప చంద్రశేఖర్, నర్సింలు గౌడ్, ప్రేమ్ కుమార్, సుందర్, దుర్గని శ్రీను, చెన్నయ్య, జిల్లెల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మీదకు రావడం సరికాదు

దోమ.మార్చి 16 ప్రభాతవార్త.: కులం పేరుతో స్పీకరును అవమాన పరిచింది స్వంత పార్టీయే అనిదోమ మండల సర్పంచుల సంఘం మాజి అద్యక్షులు కె.రాజిరెడ్డి అన్నారు.ఈ సందర్భముగ ఆయనమాట్లాడుతూ విభిన్న సంస్కృతులకు నిలయంగా జాతీయ బావాలు కలిగిన కాంగ్రెస్

పార్టీ అని తెలిపారు.ప్రభుత్వన్ని ఏర్పాటు చేసిన నాయకుల ఆదేశాలతో పార్టీ శ్రేణులు రోడ్ల మీదకు వచ్చి ప్రాంతీయ పార్టీ సభ్యుడు చేసిన వాఖ్యలను ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై నిరసన వ్యక్తం చేయడంధిష్ట బొమ్మలు తగల బెట్టడం విడ్డురంగ ఉందని అన్నారు.బహూశా ఇదే ప్రథమం కావచ్చు అని సంగం నేతఅభిప్రాయపడ్డారు.ఆదివారం పరిగి ప్రాంతంలోని పలు మండలాల్లో శాసన సభ స్పీకర్‌నీ అగౌరవ పరిచారు అని అధికారపార్టీ తరపున ప్రతి పక్ష నాయకుల దిష్టి బొమ్మల దహనం వింతగా ఉందన్నారు. శాసన సభలో చర్చలో భాగంగా ఈ సభ ఎవరి స్వంతం కాదు అనే ఉచ్చారణలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ ను ఉద్దేశించి ఈ సభ నుంచి మాజీ మంత్రి నీ సస్పెండ్ చేసిన సందర్భంలో చట్ట సభలో అధికార పార్టీ సభ్యుల కులం పేరు ప్రస్థావిస్తూ గౌరవ హోదాలో సౌమ్యుడిగా ఉన్న స్పీకర్‌ప్రసాద్ కుమార్ గారి వ్యక్తిత్వన్ని నైపుణ్యాని అదికారపార్టీ నేతలు అనడం వారే అవమానపరచడం జరిగిందనితెలిపారు.

సత్తాచాటిన సస్యరెడ్డికి సన్మానం

కోట్‌పల్లి,మార్చి 16,ప్రభాతవార్త: గ్రూప్,1 పరీక్ష ఫలితాల్లో 462.5 మార్కులు సాధించిన సస్యరెడ్డిని బంట్వారం, సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్ ఆదివారం నాడు వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో సస్యరెడ్డి నివాసంలోఆమెను శాలువతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. గ్రూప్ 1,లో కష్టపడి మంచి మార్కులు సాధించిన సస్యరెడ్డి గ్రూప్ 1 స్థాయిలో ఉద్యోగం సాధించడం చాలా సంతోషకరంగా ఉందని యువతి యువకులు అమె ఆదర్శంగా తీసుకోని ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలను అరోధించాలని వారు అకాంక్షించారు.సహకార సంఘం వైస్‌చైర్మన్‌సుధాకర్‌గౌడ్,డైరక్టర్‌లు,సుదర్శన్‌రెడ్డి,రాధాక్రిష్ణ, శివనాయక్, శ్రీశైలం,వెంకట్‌రెడ్డి,లక్ష్మయ్య,బ్యాంకు సిబ్బంది నర్సిములు, శ్రీనివాస్ పాల్గొన్నారు,

మహిళపై దాడిని ఖండిస్తున్నా

అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు

ఘట్‌కేసర్ రూరల్, మార్చి 16, ప్రభాత వార్త: మహిళపై టౌన్‌షిప్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చేసిన దాడి హేయమైన చర్యయని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పోచారం మున్సిపల్ సంస్కృతి టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్‌రావు అన్నారు. సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆదివారం అధ్యక్షుడితో పాటు మరి కొందరు ఈసీ సభ్యులతో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ ఒక చిన్న సంఘటననుఆధారంగా చేసుకుని సొసైటీ ఉపాధ్యక్షుడు సత్య నారాయణఅద్దెకునివాసంఉంటూ చిన్నహోటల్ నడుపుకుంటున్న మహిళపై దాడి చేసి కొట్టడం ఎంత వరకు సమంజసమని అన్నారు. రెసిడెన్షియల్ ఇళ్లల్లో కమర్షియల్ షాపులు నడపకూడదని ఉమ చెంపపై కొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఉమతో పాటు ఆమె భర్తపై కక్షగట్టి ఇంటికి కరెంటు కట్ చేయించడం, ఆ కుటుంబాన్ని మొదటనుండి ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, సెక్రటరీ ఇందీరా ప్రియదర్శినిలు వేధింపులకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇందీరా, సత్యనారాయణ, సభ్యుడు అనిల్‌రెడ్డిలు ఓనర్లమీద చేస్తున్న దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఇందిర ప్రియదర్శిని, అనిల్‌రెడ్లపై నాలుగేసి పీఎస్‌లో ఎఫ్ఐఆర్‌లున్నాయని అన్నారు. సొసైటీ నిర్వహణలోవాళ్ల ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ బంధువులకు కాంట్రాక్టు పనులు అప్పగిస్తూ సొసైటీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారని వారు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు బి. హరిప్రసాద్‌రావుతో పాటు సొసైటీ సభ్యులు ప్రగతి, ప్రతిభతో కాలనీవాసులు ఉన్నారు.

శివశంకర భవానీ ప్రసాద్‌కు బిరుదు ప్రదానం

షాద్‌నగర్, ప్రభాతవార్త, మార్చి 16 : ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామంలోని శ్రీ అంబా భవానీ మాత దేవాలయం పూజారి శివ శంకర్ భవానీ ప్రసాద్‌కు సర్ సీవీ రామన్ అకాడమీ సేవా సాంస్కృతిక సంస్థ ద్వారా బిరుదు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ద్వారా ఉగాది మహోత్సవ సువర్ణ ఘంటా కంకణం గోల్డ్ మెడల్స్ అవార్డును శివశంకర భవానీ ప్రసాద్ అందుకోవడం విశేషం. హరిహర కళాభవన్‌లో ఈ అవార్డును అందుకున్నట్లు శివ శంకర భవానీ ప్రసాద్ మీడియాకు తెలిపారు. సంస్థ నిర్వాహకులు ప్రముఖుల ఆధ్వర్యంలో ఈ బిరుదును అందుకున్నట్లు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో శ్రీనిరంజన మఠంలో ఆరాధనోత్సవాలు

కొడంగల్,మార్చి16 ప్రభాతవార్త: కొడంగల్ పట్టణంలోని శ్రీనిరంజన మఠంలో ఆదివారం వీరశైవసమాజం భక్తుల అద్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఆరోధనోత్సవాలు నిర్వహించారు.పురోమితులు మల్లి ఖార్జున స్వామి, గడ్డం చంద్రశేఖర్‌స్వామి, మఠం విజయ్‌కుమార్ స్వామిలఅధ్యర్యంలో శ్రీస్వామి వారికి ప్రత్యేకపూజలతోపాటు రుద్రాభిషేకం నిర్వహించారు. పాలు,పెరుగు,తేనె, నెయ్యి, చక్కర,గంధం సుగంధ ద్రవ్యాలతో బసవ లింగేశ్వర స్వామి వారికి అత్యంత వైభవంగా సమక చమక అధ్యాయాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. బిల్వాష్టక,శివాష్టకం,అష్టోత్తర శతనామావళితో స్వామివారిని స్మరించుకున్నారు దైప దీప నైవేద్యాలను సమర్పిస్తు స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం శ్రీనిరంజన మఠం పీఠాధిపతులు డాక్టర్ సిద్దలింగ మహాస్వామి వారికి వీరశైవ సమాజం భక్తులు పాదపూజ చేశారు.నిరంజన మఠంలో బసవలింగేశ్వర స్వామివారి పల్లకి సేవా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మేన్ ఆర్.గురునాథ్‌రెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు.

నిరంజన మఠంలో భజన కార్యక్రమాలు

అనంతరం మఠాధిపతులు శ్రీజగద్గురు డాక్టర్ సిద్దలింగమహాస్వామి గురునాథ్‌రెడ్డిని సన్మానించారు.

పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయ భజన మండలిసభ్యులు భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం నియోజకవర్గ అద్యక్షులు కొపూరు విజయవర్ధన్,సమాజసభ్యులు బుక్కవిజయ్‌కుమార్, గంతల సంగప్ప, బాలప్రకాష్, తారాపురం రవి,గంటి సర్వేష్, రాకేష్ ఎ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి ః శ్రీనింజన మఠం పీఠాదిపతులు డాక్టర్ సిద్ధలింగ మహాస్వామి ః

ప్రతిఒక్కరూ కొంత సమయం ఆధ్యాత్మిక చితన అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని శ్రీజగద్గురు నిరంజన మఠం పీఠాధిపతులు డాక్టర్ సిద్ద లింగవ ఽహాస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీనిరంజన మఠంలో స్వామివారి ఆరాధ నోత్సవాలను పురస్కరించు కొనిభక్తులకు ప్రవచనాలు అందించారు.

భక్తి,ద్యానం, భగవత్ చింతన అలవర్చుకోవడంతో ఆరోగ్యంగా ఉండేందుకు ఆస్కారం ఉంటుందని,భక్తితో దేనినైనా సాధించే ందుకు అవకాశం ఉంటుందనిఅన్నారు. సాంస్కృతిన ాంప్రదాయాలను పాటిస్తూ ధర్మాన్ని పరిరక్షిస్తు సమాజం అభివృద్ధికి కృషి చేయా లన్నారు. నిర్మలమైన మనస్సుతో భగవంతుడిని ఆరాధిస్తే శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని అన్నారు.కార్యక్రమంలో వీరశైవసమాజం సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి సహకారం

విద్యార్థుల సమస్యలు తీర్చుతానని హామీ.

జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో వేదికను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్ రూరల్, మార్చి 16, ప్రభాత వార్త : ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బ్లాక్‌బోర్డు, కరెంటు మోటారు ఏర్పాటుకు ఆర్థికంగా సహకరించాలని గ్రామస్థులు పలువురు ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్లారు. ఆదివారం టీడీపీ సీనియర్ నేత మఠం శశిధర్, గ్రామస్థులు ఈ మేరకు ఎమ్మెల్సీని కలిసి పాఠశాల సమస్యలను వివరించారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి త్వరలోనే విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను తీర్చుతానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మొగిలిగిద్ద పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు, ఉపాధ్యాయుల తరపున ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ సర్పంచ్ కృష్ణ

నందిగామ, మార్చ్ 16, ప్రభాతవార్త : ప్రతి పల్లెను తన సొంతూరుగా భావించి ప్రగతికి దారులు వేస్తున్న మా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు రుణపడి ఉంటామని నర్సప్పగూడ మ